మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :301 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 01-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## 2029లోనూ మోదీనే ప్రధాని: సీఎం ఫడ్నవిస్



ముంబై: దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ (ఇంకా చాలా ఏళ్లు నాయకత్వం వహిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు. మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదని, 2029లోనూ మోదీని ప్రధానమంత్రిగా మనం చూస్తామని చెప్పారు. మోదీ సెప్టెంబర్‌లో రిటైర్‌మెంట్ కావాలనే ఆలోచనతో నాగపూర్‌లోని ఆర్‌ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి మోహన్ భగవత్‌ను కలిసారని శివసేన (యూబీటీ)నేత సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలను ఫడ్నవిస్ కొట్టివేశారు. మహారాష్ట్ర నుంచి మోదీ వారసుడు వస్తారంటూ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలపై ఫడ్నవిస్ స్పందిస్తూ... ''మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు. మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం. అది మొఘలుల సంస్కృతి. దానిపై (మోదీ వారసత్వంపై) చర్చించేందుకు ఇంకా సమయం రాలేదు'' అని అన్నారు. 2లో

## ప్రాణత్యాగానికైనా సిద్ధమే: ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ



కోల్‌కతా: బెంగాల్‌లో అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అలాంటి వారి ఉచ్చులో పడవద్దని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ పిలుపునిచ్చారు. బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుందని, రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరని, అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని అన్నారు. బీజేపీ 'విభజన రాజకీయాలు' చేస్తోందని ఆరోపించారు. కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో సోమవారంనాడు జరిగిన ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ పాల్గొన్నారు. బీజేపీ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, వారికి మైనారిటీలతో సమస్య ఏదైనా ఉంటే అందుకోసం దేశ రాజ్యాంగాన్ని మారుస్తారా? అని ప్రశ్నించారు. మీరు హిందువా అని ఎవరైనా ప్రశ్నిస్తే, తాను హిందువునని, ముస్లింనని, సిక్కునని, ఇండియన్‌నని చెబుతానని, ఎవరేమి చేస్తారని నిలదీశారు. విభజించి పాలించాలని బీజేపీ చూస్తోందని, 2లో అలా తాము జరగనీయమని చెప్పారు.



# హైదరాబాద్ లో వాన్ గార్డ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

### సీఎం రేవంత్ రెడ్డితో వాన్ గార్డ్ ప్రతినిధుల భేటీ
### 2300 ఉద్యోగాలకు లైన్ క్లియర్

:ప్రపంచంలోని ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'వాన్‌గార్డ్' హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్‌గార్డ్ మన దేశంలో నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం సమావేశమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. ఈ సంస్థ సీఈఓ సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ%-%వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు వాన్‌గార్డ్ తెలిపింది. రాబోయే 4 సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు సేవలు అందిస్తోంది. హైదరాబాద్ లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్? హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫీషియల్ 2లో

## అప్పుడే సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడింది



హైదరాబాద్, మార్చి 31: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి సెల్యూట్ అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఆస్తులు అమ్మి.. అప్పులు తేవడమే పనిగా పెట్టుకున్నారనంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌తో హెచ్‌సీయూ విద్యార్థులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో చోటు చేసుకొంటున్న పరిణామాలను కేటీఆర్‌కు వారు వివరించారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూ విద్యార్థులకు ఆయన తన మద్దతు ప్రకటించారు.

అనంతరం కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీలో 45 వేల ఎకరాలు అమ్ముకోబోతున్నప్పుడు.. హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాలు ఎందుకు? అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. హెచ్‌సీయూ వ్యవహారంపై కేంద్రాన్ని రాజ్యసభలో ప్రశ్నిస్తామన్నారు. అవసరమైతే.. ఈ అంశంపై కోర్టుకు వెళతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అయినా.. కేంద్రీయ విద్యాలయంపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం ఏంటంటూ రేవంత్ సర్కార్‌ను నిలదీశారు. అయితే హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు శ్రీధర్ బాబు, భట్టి 2లో

## హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. భయంతో జనం పరుగులు

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఇటీవల పలు ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక వాడ ఉన్న ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సరైన రక్షణ చర్యలు పాటించకపోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇవాళ (సోమవారం) నాచారం పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బీవైసీ ఫ్యాబ్రికేషన్స్ పరిశ్రమలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేస్తున్నారు. పొగలు దట్టంగా వ్యాపించడంతో అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. చట్టూ పక్కల ప్రాంతాల్లో పొగ వ్యాపించి స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

హైదరాబాద్: హెచ్‌సీయూ భూముల పై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. హెచ్‌సీయూ భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. 4 వందల ఎకరాల 400 %ఖుఎతీవం%) భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో 2లో



## స్థానిక ఎన్నికలపై ఫోకస్.. బీజేపీ టార్గెట్ ఫిక్స్



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఇవాళ(సోమవారం) హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని 2లో

# ప్రాణత్యాగానికైనా సిద్ధమే: ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ

“మేము లౌకికవాదులం. ఒకవైపు నవరాత్రులు జరుగుతున్నాయి. వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సమయంలో ఎలాంటి అరాచకాన్ని వ్యాప్తి చేయరాదని కోరుకుంటున్నాం. సామాన్యులు అరాచకాన్ని వ్యాప్తి చేయరు. రాజకీయ పార్టీలు అలాంటి చర్యలకు పాల్పడతాయి. ఇది సిగ్గుచేటు. ఇంతకు ముందు వామపక్షాలు సెక్యులరిజం గురించి స్టేట్‌మెంట్లు ఇచ్చేవి. ఇప్పుడు వామపక్షాలు, బీజేపీ చేతులు కలిపాయి. మేము ఒంటరి పోరాటం చేస్తున్నాం. అన్ని మతాల కోసం మేము ప్రాణత్యాగానికి కూడా సిద్ధం. మైనారిటీలను రక్షించడం మెజారిటీల కర్తవ్యం. మెజారిటీలతో కలిసి జీవించడం మైనారిటీల కర్తవ్యం” అని మమత పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలపై ఫోకస్.. బీజేపీ టార్గెట్ ఫిక్స్


కిషన్‌రెడ్డి విమర్శించారు.ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని .. పోరాటాలకు సిద్ధం కావాలని బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. పోరాటాల ద్వారా పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసుకోవాలని చెప్పారు. అంబేద్కర్ జయంతి సమయం లోపుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. వందశాతం బూత్, మండల కమిటీలు పూర్తి చేసుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. రైతు, విద్యుత్ కోతలు, నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. యువమోర్చా, మహిళా సమస్యలపై మహిళా మోర్చా పోరాటాలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన

హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూ యజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల కిత్రం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని, ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేల్చింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు (లేక్) లేదని.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను (%=శీఎఎం టశీతీఎ్ఱశీఅ%) దెబ్బతీయదని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల (రియల్ ఎస్టేట్) ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది. నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఈ భూమికి సంబంధించి ప్రభుత్వం సోమవారం ఒక కీలక ప్రకటన చేసింది. ఈ భూములకు సంబంధించి బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారంటూ మండిపడింది. మరోట్కపు హెచ్‌సీయూలో విద్యార్థుల నిరసన కొనసాగుతోంది. పోలీసుల ఆంక్షలపై విద్యార్థులు మండిపడుతున్నారు. ప్రభుత్వ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఆమరణ దీక్ష చేస్తామంటున్నారు. ఈ క్రమంలో హెచ్‌సీయూలో పోలీసులు భారీగా మోహరించారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తుల గడువు పొడిగించాలి

### ఏఏబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు



మేడిపల్లి(నమస్తే హైదరాబాద్):తెలంగాణ లో నిరుద్యోగ యువత కోసం స్వయం ఉపాధిక్రింద కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువవికాస్ పథకం దరఖాస్తుల గడువు పొడిగించాలని అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు అన్నారు.పండుగలు వరుస సెలవులు రావడం, అర్హులైన వారికి కావలసిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకొరకు తహసీల్దార్ ఆఫీస్ లో దరఖాస్తు చేసుకుని ఎదిరిచుస్తున్నారు. ప్రభుత్వం చొరవ చూపి రాజీవ్ యువ వికాస్ పథకంక్రింద అర్హులందరూ దరఖాస్తులు చేసుకొనేలా గడువును పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# హైదరాబాద్ లో ‘వాన్‌గార్డ్’ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

ఇంటెలిజెన్స్ (ఏఐ),డేటా అనలిటిక్స్,మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్రణాళికను సిద్ధం చేస్తోంది. హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు వాన్‌గార్డ్ ముందుకు రావటం సంతోషకరమైన పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని వివరించారు. జీసీసీ నెలకొల్పడానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం,ఆవిష్కరణలకు హైదరాబాద్ అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు.వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామని తెలిపారు.తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ,మొబైల్,క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# అప్పుడే సీఎం రేవంత్ రెడ్డి కన్ను పడింది

విక్రమార్క.. ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు.

అరెస్ట్ అయిన ఇద్దరు విద్యార్థుల ఆచూకీ ఎక్కడో డీజీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్‌సీయూ వ్యవహారంపై బీజేపీ, కమ్యూనిస్టులు తమ వైఖరిని చెప్పాలని నిలదీశారు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అని ఆయనే చెప్పాడని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. హెచ్‌సీయూలో ఫుట్ బాల్ ఆడినప్పుడే రేవంత్ కన్ను భూములపై పడిందని పేర్కొన్నారు.

కోర్టుకు సెలవు దినాలు చూసుకుని.. ప్రభుత్వం ఈ భూములను చదును చేస్తోందని విమర్శిచారు. హెచ్‌సీయూలో కాంగ్రెస్ చేస్తోన్న అరాచకం.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కన్పించటం లేదా? అంటూ కేటీఆర్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. గతంలో హెచ్ సీ యూకు రెండు సార్లు వచ్చిన రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడరంటూ నిలదీశారు. ముంబయి, ఛత్తీస్‌గఢ్ అడవులపై మాట్లాడే రాహుల్ గాంధీ.. హైదరాబాద్ గురించి ఎందుకు మాట్లాడరంటూ సందేహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉద్యమాన్ని మలినం చేసే మూరు?డు రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు.

విద్యార్థుల ఉద్యమానికి రాజకీయాలను ఆపాదించాలనుకోవటం లేదన్నారు. అందుకు రాజకీయ పార్టీగా తాము క్యాంపస్‌కు పోవటం లేదని తెలిపారు. హెచ్‌సీయూ భారతదేశానికే తలమానికమని పేర్కొన్నారు. సంబంధం లేకున్నా.. హెచ్‌సీయూ భవిష్యత్ కోసం విద్యార్థులు పోరాటం చేస్తున్నారని వివరించారు. %ఎజఖ% విద్యార్థుల తెగువ పోరాట స్ఫూర్తి గొప్పదిని ఈ సందర్భంగా కేటీఆర్ పేర్కొన్నారు. వందల జేసీబీలతో ప్రభుత్వం అరాచకం సృష్టిస్తుంది ఆరోపించారు. 2,600 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో హెచ్‌సీయూ ఉందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంక్రీటు జంగిల్ మధ్యలో పచ్చదనంతో %ఎజఖ% పశ్చిమ హైదరాబాద్‌కు ఊపిరి పోస్తోందన్నారు. అయినా పర్యావరణ పరీక్షలు చేయకుండా 400 ఎకరాలను ఎలా అమ్ముతారంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు.


# హలో బీసీ చలో ఢిల్లీకి భారీగా తరలిన వెళ్లిన వరంగల్ బీసీ సంఘం నేతలు

### జెండా ఊపి బీసీ నేతలను కార్యోన్ముకుల్ని చేసి ఢిల్లీకి పంపిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్




కాజీపేట, మార్చి 31 (నమస్తే హైదరాబాద్) రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంలో బీసీ కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం హార్షనీయమని, ఆ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని, బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చి ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరు గర్జన చేపట్టడంతో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో 200 మంది బీసీ నేతలు ప్రత్యేక రైలులో ఢిల్లీకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమనికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ జెండ ఊపి బీసీ సంఘం నేతలను కార్యోన్ముకుల్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీలపై తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. అదేవిధంగా దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీల కులాలను లెక్కించమంటే బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీసీలపై వ్యతిరేకత ప్రదర్శిస్తుందని, కుక్కలను, నక్కలను, పిల్లులను లెక్కించే బిజెపి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. బీసీలపై బిజెపికి ఏమాత్రం ప్రేమ ఉన్న జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి పంపించిన విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మల శోభారాణి, బీసీ సంక్షేమ సంఘము రాష్ట్ర, జిల్లా నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, భీమగాని యాదగిరి, దూలం సిద్దయ్య, గుండగని వేణు, దేగల శ్రీనివాస్, జంపాల చంద్ర శేఖర్, వేముల మహేందర్, అరేగంటి నాగరాజు, కాసాగోని అశోక్, బంక సరళ, ప్రమోద, తెల్ల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షుడి గా చెరుకుపల్లి లక్ష్మణ్




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 31: బహుజన్ సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడి గా జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన చెరుకుపల్లి లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు బుడిగ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పార్టీ బలోపేతానికి సంబంధించి అనేక విషయాలు మీద సుదీర్ఘంగా చర్చించి పార్టీని ముందుకు తీసుకుపోతావని ఆశిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ చేతులమీదుగా నియమక పత్రాన్ని అందజేశారు.లక్ష్మణ్ గతంలో జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షునిగా, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జిగా కూడ అనేక రకమైన పదవులలో కొనసాగారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ...తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కు రాష్ట్ర కార్యదర్శి దయాకర్ మౌర్య కు,జిల్లా ఇన్చార్జి ఎర్ర రాంబాబు కు ప్రత్యేక జై భీమ్ లు తెలియజేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో పార్టీని బూత్ సెక్టార్ స్థాయి నుండి అన్ని మండల కమిటీలు నియమించి పార్టీని నియోజకవర్గంలో అగ్ర భాగాన నిలుపుతానని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చినవి ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ల సమస్యల పరిష్కారం కోసం పనిచేసేది బహుజన్ సమాజ్ పార్టీ ఒకటే అని తెలిపారు.

## హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన బీసీ సంఘం నాయకులు



పోచారం మార్చి 31 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని బీసీల హక్కుల సాధనకై హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమానికి కదము తొక్కుతూ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారపు గణేష్ చారి, కన్వీనర్ బాలగౌని బాలరాజ్ గౌడ్ ఆదేశాలతో బీసీలంతా ఏకమై రైలులో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అదేవిధంగా టి పి సి సి మాజీ అధికార ప్రతినిధి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలగౌని వెంకటేష్ గౌడ్, బీసీ సంఘం నాయకులు, ఐలు వెంకన్న నేతృత్వంలో చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి పోచారం మున్సిపాలిటీ బీసీ సంఘం నాయకులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బాలగౌని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అనేక రంగాలలో అనేక విధాలుగా నష్టపోతున్నారని రాజకీయ రంగంతో పాటు అన్ని రంగాలలో బీసీలకు న్యాయం జరిగి , అభివృద్ధి పథంలో ముందుకు నడవాలంటే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బీసీల రిజర్వేషన్ బిల్లును ఆమోదించాల్సిందే లేకపోతే బీసీల ఆగ్రహానికి గురైతారు, బీసీల హక్కుల సాధనకై బీసీలంతా ఏకమై మా హక్కును సాధించుకునే అంతవరకు పోరాడుతామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదిస్తే బిజెపి ప్రభుత్వానికి బీసీలంతా కృతజ్ఞతలు తెలియజేస్తామన్నారు, ఈ సందర్భంగా చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన పోచారం మున్సిపాలిటీకి చెందిన బీసీ నాయకులు ఉప్పమూరి వెంకటేష్ వంగాల లక్ష్మి శ్రీధర్ బి రాజేందర్ యోగేష్ బి రేణుక అర్జున్ కవితా స్వాతి వీరేందర్ వీరితో పాటు చాలామంది నాయకులు బయలుదేరి వెళ్లారు.

## 30 ఏండ్ల తర్వాత అ"పూర్వ" కలయిక

- ఆత్మీయ కలయికకు వేదికైనా వెంపటి ప్రాథమిక పాఠశాల
- పాత జ్ఞాపకాలు.. తీపి గుర్తుల కు వేదికైనా వెంపటి పాఠశాల
- 30 ఏళ్ల తరువాత పాఠశాల చెంతకు చేరిన పూర్వ విద్యార్థులు



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 31: మనకు తెలిసిన వ్యక్తే కొద్ది రోజుల తర్వాత కనిపిస్తేనే ఎంతో ఆనందంగా పలకరించి మాట్లాడుతాం.. అదే 10 సంవత్సరాలు కలిసి చదువుకొని ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం, కొందరు.. పెళ్లిళ్లు చేసుకొని మరికొందరు ఎవరి గమ్యంలో వారు వెళ్లి మళ్లీ 30 ఏళ్ల తర్వాత ఒక్క చోట కలిసిన వారి ఫీలింగ్స్ ఎలా ఉంటాయో చెప్పనక్కర్లేదు. ఆత్మీయ సమ్మేళనంతో అందరూ ఒక్క చోట కలిస్తే ఇక ఆ ఆనందానికి అవధులుండవు.. ఆ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామం లో సోమవారం 1990- 91 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ కలయిక కు ప్రాథమిక పాఠశాల వేదికైయింది.ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు, చిల్లర పనులు కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది చిన్ననాడు మనతో చదువుకున్న దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలానే ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి. తను చదువుకునే రోజులు.. చేసే అల్లరి.. స్నేహితుల కోసం చేసే ఫైటింగ్లు.. వారితో కలిసి ఆడిన ఆటలు.. చిన్న చిన్న గ్యాంగ్లు.. అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఈదుల్ ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. లౌకికత్వాన్ని కాపాడుతూ శాంతియుతంగా నెలరోజులు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పీఏసీ చైర్మన్, శాసన సభ్యులు అరెకపూడి గాంధీ సోమవారం మాదాపూర్ డివిజన్ కు చెందిన నాయకులు ఖాసీం,బాబు మియా,అబ్దుల్ రహమాన్, చందానగర్ డివిజన్ కు చెందిన మహ్మద్ బేగ్ ,అక్బర్ ఖాన్,అంజద్, అన్వర్ షరీఫ్, అక్బర్ ఖాన్ , శేరిలింగంపల్లి డివిజన్ చెందిన అబీబ్ బాయ్,మియపూర్ డివిజన్ జాకీర్,హఫీజ్పెట్ డివిజన్ అక్తర్,జమీర్,హమీద్ వారి నివాసాలకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి శ్రీకాంత్,రఘునాథ్ రెడ్డి,ఎర్రగుడ్ల శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు, ముస్లిం మతపెద్దలకు ఎమ్మెల్యే గాంధీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మిరియాల రాఘవరావు, గణేష్ ముదిరాజ్, మారబోయిన రాజు యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ప్రసాద్, లక్ష్మారెడ్డి, నాగరాజు, ఓ వెంకటేష్, నరేందర్ బల్లా, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్,, రాజు యాదవ్,సందీప్ రెడ్డి, అంజాద్, యశ్వంత్, రాహుల్, ఇస్మాయిల్ మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్ నాయకులు మారబోయిన రాజు యాదవ్,ఓ వెంకటేష్, నటరాజు, నరేందర్ బల్లా, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్ ఉన్నారు.

## హమీద్ పటేల్ కు రంజాన్ శుభాకాంక్షలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఈదుల్ ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. లౌకికత్వాన్ని కాపాడుతూ శాంతియుతంగా నెలరోజులు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలకు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సోమవారం కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు రాగం నాగేందర్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. హమీద్ పటేల్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీశైలం, రాజు తదితరులు ఉన్నారు..

## బోడుప్పల్ లో ఘనంగా రంజాన్ వేడుకలు.



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక "ఈదుల్ ఫితర్" ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్ద మొహమ్మద్ షఫీ రంజాన్ సందేశంలో భాగంగా ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని, తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అనంతరం ఒకరికొకరు అలాయ్ బలయ్ చేసుకుంటా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్

తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్) :తిరుమలగిరి పట్టణ కేంద్రంలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు సందర్భంగా తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ పట్టణ కేంద్రంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరుల ప్రార్థన అనంతరం వారిని అలింగనం చేసుకుని వారందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినారు. వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ఆధ్యాత్మిక భక్తికి స్వీయ క్రమశిక్షణకు ఉత్తమ సమయంగా భావిస్తారని సమాజంలో కృతజ్ఞత ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేద ప్రజలను ఆదుకోవడానికి వారికి దానం చేయడానికి కోపాన్ని నిగ్రహించుకోవడానికి ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీను, కొంపల్లి రాము గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోండ్ల వంశీ, 14వ వార్డు ఇంచార్జ్ పత్తి పురం సుధాకర్, కాంగ్రెస్ నాయకులు మాసంపల్లి మోహన్, బేతు లింగయ్య, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలి

### కడవెండి ముద్దు బిడ్డ కామ్రేడ్ రేణుక ఎన్కౌంటర్ లో మరణించడం బాధాకరం-ఇప్ప పృథ్వి రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ): బస్తర్లో జరిగిన ఎన్కౌంటర్లో కడవెండి గ్రామానికి చెందిన మహిళా నాయకురాలు కామ్రేడ్ రేణుక అలియాస్ బాను మృతి చెందడం బాధాకరం కామ్రేడ్ రేణుక 35 సంవత్సరాల క్రితం సమసమాజ స్థాపన కోసం పీపుల్స్ వార్ పార్టీలో చేరి క్రమంగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ గా ఎదిగింది. మధ్యభారతదేశంలో విస్తారంగా ఉన్న అత్యంత విలువయిన ఖనిజ సంపదను కార్పొరేటు కంపెనీలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే బీజేపీ సర్కారు "ఆపరేషన్ కగార్" ను కొనసాగిస్తూ లక్షలాది పారామిలిటరీ బలగాలను దండకారణ్యంలో దింపి విచ్చలవిడిగా భూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ఈ మారణకాండకు పాల్పడుతుంది. అమాయకపు ఆదివాసీలను కూడా మావోయిస్టుల పేరుతో ఎన్కౌంటర్లకు పాల్పడుతూ దండకారణ్యం నుండి ఆదివాసీలను పూర్తిగా ఖాళీ చేయించడమో లేక చంపివేయడమో చేసి ఆ ప్రాంతాన్ని కార్పొరేటు కంపెనీలకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే మోదీ సర్కారు ప్రణాళికాబద్ధంగా ఇదంతా చేస్తుంది. 2024 లో 300 మందిని ఎన్కౌంటర్ల పేరు మీద చంపిన బీజేపీ సర్కారు 2025లో ఇప్పటికే దాదాపు 200 మందిని చంపివేయడం అమానవీయం. భారతదేశం తన పిల్లలను తానె చంపుకుంటున్న ఈ సందర్భంలో మేధావులు, బుద్ధిజీవులు, ప్రజాస్వామిక ప్రేమికులు గళమెత్తాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మావోయిస్టు పార్టీని చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలి. కంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, పారామిలిటరీ బలగాలను దండకారణ్యంలో నుండి వెంటనే ఉపసంహరించి చర్చలకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలి.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :మేడిపల్లి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేముల కేశవనాదం గౌడ్ అధ్యక్షతన 20వ డివిజన్ ఆనందమై రెసిడెన్సి అపార్ట్మెంట్స్ ఎఫ్ బ్లాక్ ప్రాంతంలో ప్రధాన కార్యదర్శి పల్లె బాలరాజు గౌడ్ తో కలిసి సోమవారం నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ వేముల కేశవనాదం గౌడ్ మాట్లాడుతూ.. మేడిపల్లి ప్రాంతంలో లయన్స్ క్లబ్ స్థాపించి ఒక సంవత్సరం పూర్తి చేసుకొని రెండవ సంవత్సరానికి అడుగిడుతున్న సందర్భంగా ఎండాకాలంలో నిరుపేద ప్రజలు నిత్య అవసరాల కోసం ఎంతో కష్టపడుతున్నారని,ఈ సందర్భంగా నిరుపేద ప్రజల కోసం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ మేరకు ఒక్కొక్క కుటుంబానికి ఒక క్వింటల్ రైస్ డొనేట్ చేయడం జరిగిందని తెలియజేశారు.రైస్ దాత లయన్ దాస అనిత నర్సయ్యల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని క్లబ్ ద్వారా వారు అందజేశారని పేర్కొన్నారు. ఈ క్వింటాల్ రైస్ ను బోడుప్పల్ వాస్తవ్యులు అయిన ఎం కవిత చందు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పల్లె బాల్రాజ్ గౌడ్, లయన్ లావణ్య,లయన్ ఎస్ మహేందర్ రావు,లయన్ ప్రభాకర్ రావు,లయన్ బీ రవీందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పీఏసీ చైర్మన్ ,శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం రంజాన్ సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ లోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.మసీదులో ప్రార్థనలు చేసిన అనంతరం వారికి వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసం పాటిస్తారన్నారు. వారు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఎప్పటి నుండో వస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో కన్నుల పండుగ గా రంజాన్ వేడుకలు

**భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరుల ప్రార్థనలు**

**రంజాన్ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్**

**గుడిపాటి సైదులు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్**

**తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్**

**చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**







నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 31: తుంగతుర్తి మండల కేంద్రంలోని ఈద్గాలో రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకొని అలాయ్ బలాయ్ తీసుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, గుడిపాటి సైదులు ఉమ్మడి నల్గొండ డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్, మరియు చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో గడిపడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. హిందూ ముస్లింలు కలిసిమెలిసి సోదరా భావంతో సమానత్వం సమైక్యత స్ఫూర్తిని నింపే విధంగా ఉండాలని గిరిధర్ రెడ్డి అన్నారు. ప్రతి వ్యక్తి దానగుణం కలిగి ఉండాలని తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్ప లక్ష్యంగా మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని గుడిపాటి సైదులు తెలిపారు.అల్లా అందరికీ శాంతి, శ్రేయస్సును ప్రసాదించాలని, ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అంతా సుఖసంతోషాలతో జీవించాలని చింతకుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, గంగరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, కాంగ్రెస్ నాయకులు కలకోట్ల మల్లేష్ మిట్ట కడుపుల అనూక్ ,పెద్ద బోయిన అజయ్, మంగళపల్లి నాగరాజు, వంశి యాదవ్, ప్రవీణ్ రెడ్డి మరియు ముస్లిం మత గురువు మౌలానా ,మైనారిటీ మండల అధ్యక్షులు జాన్ సార్, లాలు, జానీ, మజీద్, మౌలానా, అబ్దుల్ ఆహాద్, దస్తగిరి, జానీ భాష, ఉస్మాన్ ,అటల్ పీరా, షబ్బీర్, అబ్దుల్, హమీద్ , ముస్తఫా, కరీం, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటుకున్న శారద సేవా నిధి సొసైటీ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 31: తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధురాలు మిట్టగడుపుల రాములమ్మకు శారదా సేవా నిధి సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం 50కేజీల బియ్యం తోపాటు నిత్యవసర వస్తువులను అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ కోశాధికారి రెడ్డబోయిన నాగరాజు మాట్లాడుతూ శారద సేవా నిధి సొసైటీ ఆధ్వర్యంలో మండలంలో మునుముందు సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడుతూ పేదలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాలె కమలాకర్, మేద్దుల సుధాకర్, పూర్వ శారదావిద్యమందిర్ స్కూల్ టీచర్ బింగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకానికి గడువు పెంపు

నమస్తే హైదరాబాద్ : రాజీవ్ యువ వికాస్ పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు,అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్ కు పలు సూచనలు చేశారు.అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయలలోపు రుణం వంద శాతం మాఫీ,లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2 లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది.

రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేసిన తర్వాత వాటిని తీసుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లలో ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, సూచనల ప్రకారము హెల్ప్ డెస్క్ కార్యాలయంలో ఫిజికల్ గా అప్లికేషన్లు అందుబాటులో ఉంచి తీసుకుంటామని అన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డిఆర్డిఓ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యాన్ని కాపాడేందుకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : :మతసామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.దామెర మండలం ఒగులాపూర్ సైలని బాబా దర్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.ముస్లిం సోదర సోదరీమణులంతా రంజాన్ పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని,పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం అని, సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.రాష్ట్ర ప్రజలు,పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## మెరుగైన వైద్యం అందించడంలో నిరుపేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

### క్యాన్సర్ బారిన పడిన చిన్నారికి 5 లక్షల ఎల్ఓసి అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




నమస్తే హైదరాబాద్ : :అపత్కాల సమయంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ,రెడ్డి కాలనీకి చెందిన ఎండీ నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంజూరు చేయించారు.ఈ మేరకు సోమవారం హన్మకొండ,కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎల్ఓసి అనుమతి పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలోను బాలుడి పరిస్థితిని చూసి చలించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

## నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నమస్తే హైదరాబాద్ : :నరసింహ రెడ్డి లాంటి నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నరసింహ రెడ్డి ఇటీవల మరణించడంతో ఇబ్రహీంపూర్ లోని వారి నివాసంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ,గ్రామ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.వ్యక్తిగతంగా అత్యంత సన్నిహితుడైన నరసింహ రెడ్డి నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమని,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## గ్రామ బోరు బావి విద్యుత్ కేబుల్ ను కట్ చేసి ఎత్తుకెళ్లిన దుండగులు





నమస్తే హైదరాబాద్ : గ్రామంలో తాగునీటి సరఫరాకు ఉపయోగపడే బోరు బావి విద్యుత్ కేబుల్ వైర్ ను కట్ చేసి గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.వికోట మండలం పెద్దభారినేపల్లి గ్రామ పంచాయతీ ఆదినేపల్లి గ్రామం లో ఈమధ్య కాలంలోనే ఆదినేపల్లి గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గ్రామస్థులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.దీంతో ప్రభుత్వం బోరు బావిని మంజూరుచేసి బోరు వేయడంతో నీళ్లు బాగా వచ్చాయని,గ్రామంలో నీటి సమస్య తీరింది అనుకున్న గ్రామస్థులకు దుండగులు మళ్ళీ నీటి సమస్యను తలెత్తేలా చేశారు.ఉగాది పండుగ వేళ గుర్తు తెలియని దుండగులు బోరు బావి విద్యుత్ కేబుల్ ను కట్ చేసి ఎత్తుకెళ్లారు.దీంతో గ్రామంలో పండుగ వేళ తాగునీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బోరు బావి కేబుల్ ను ఎత్తుకెళ్లిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, అదేవిదంగా త్వరితగతిన గ్రామానికి తాగునీరు అందేలా ప్రభుత్వ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## చత్తీస్ గడ్ లో భారీ ఎన్ కౌంటర్

### మావోయిస్టు అగ్రనేత రేణుక మృతి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు రేణుకఎన్ కౌంటర్లో మృతి చెందినట్లు ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు.దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మహిళా మావోయిస్టు గుర్తింపు

దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు

చైతుది వరంగల్ జిల్లా కడవెండి గ్రామం ఆమె 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు.

మృతురాలి స్వస్థలం వరంగల్ జిల్లా కడ వెండి నివాసి ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తింపు పొందారు ఎల్.ఎల్.బి చదివిన తిరుపతి లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, అటు మహిళా సంఘం లో పనిచేస్తూ అప్పటి,ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుక చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లినట్టు తెలుసు. ఆ తరవాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరీ నీ గా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్ గా ప్రస్తుతంకొనసాగుతున్నట్లు తెలుస్తుంది 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లిన రేణుక తండ్రి సోమయ్య (సార్)ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు ఒక సోదరుడు గుమ్మడి వెల్లి రాజశేఖర్ న్యాయవాది గా పనిచేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ వుసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బి బి సి(తెలుగు) లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసి అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయినట్లు తెలిసింది కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం విప్లవాల కిల్లా గా పేరుంది. రేణుక మరణంతో కడవెండి గ్రామం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. కడవండి గ్రామం నుంచి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులోని నాగారంలో ఉంటున్నట్టు సమాచారం తన మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి చత్తీస్ గడ్ వెళ్తున్నట్టు తెలిసింది. వీళ్ళ కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుంది మేనమామ సైతం రవి అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తుంది.

## మందుల సామేలకు మంత్రి పదవి ఇవ్వాలి

### కలకోట్ల మల్లేష్ తుంగతుర్తి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 31: మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యమకారుడు తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ కు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తుంగతుర్తి మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని గత పాలకులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో సుమారు 1400 కోట్ల నిధులు తీసుకొచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ చరిత్రలోనే 52 పైచిలుకు మెజారిటీతో నియోజకవర్గంలో గెలిచి ఎవరు చేయని తరహాలో మందుల సామెల్ నేరుగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు సంబంధిత జిల్లా ఇతర ప్రాంతాల మంత్రులను కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కష్టపడే వ్యక్తిత్వం ఉన్న మందుల సామేలుకు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే మాదిగ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని అంతేకాకుండా తుంగతుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.



## మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ రంజాన్

### రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**నమస్తే హైదరాబాద్ :** రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని,మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్ పరిధిలోని మామునూరు లక్ష్మీపురం గ్రామంలోని ఈద్ -గా-గుల్షన్ ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్ కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు,ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అలాగే తను ఈ ప్రాంతం నుంచి పెరిగి ఉన్నత విద్యలను అభ్యసించి తన చిన్నతనం నుంచి ఎన్నో క్రీడల్లో పాల్గొని ఒక హాకీ క్రీడాకారుడిగా అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం వెళ్లడం తనకు చాలా ఆనందకరమని అదేవిదంగా ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నిక అవ్వడం చాలా సంతోషకరమని అన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా,దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ పర్వదినం రోజున ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ,ముస్లిం పెద్దలు బాబా భాయ్,జమీర్,సిద్ధిక్,అఫ్జల్,ఎం.డి సర్వర్, ఎం.డి నయీముద్దీన్,ముస్లిం సోదరులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సహనం,దయా,కరుణలు పెంపొందించే మాసం రంజాన్ మాసం

### మానవత్వమే ప్రధానమని గుర్తు చేసే పండుగ రంజాన్

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** :రంజాన్ మాసం అనేది నిస్వార్థతకు,ఉపవాసానికి,ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం అని,ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి,దయా,కరుణలు నింపుతుందని,అన్ని మతాల మధ్య సౌహార్దం,భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.సోమవారం పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పాలకుర్తి పట్టణంలోని ఈద్గా మైదానంలో ఏర్పాటు చేసిన నమాజ్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి,పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి,వారి కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా కృషి కొనసాగుతుందని, అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం పెద్దలను,మత గురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు.అనంతరం ప్రజలతో ముచ్చటించి,వారి అభిప్రాయాలు స్వీకరించారు.

## నిస్వార్థతకు,ఆధ్యాత్మిక నియమనిష్టలకు రంజాన్ పవిత్ర మాసం

### కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** :రంజాన్ అనేది నిస్వార్థతకు,ఉపవాసానికి,ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం అని కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి అన్నారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో కట్కూరి దేవేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి,పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి,దయా కరుణలు నింపుతుందని,అన్ని మతాల మధ్య సౌహార్దం,భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుందన్నారు.ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు,మీ కుటుంబాల్లో ఆనందం,శాంతి,ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ,పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ,కాంగ్రెస్ నాయకులు పసుల రమేష్,బండి సదానందం,మార్క రఘుపతి గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి రంజాన్ అలీ,మాజీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి అలీ,పబ్బ శ్రీనివాస్,ఎండి సాబీర్,కోడెపాక ఐలయ్య,నల్లెల్ల అనిల్,ఏకు రాజు,చందుపట్ల రాఘవరెడ్డి,బొచ్చు జెమిని,పరకాల మండల,పట్టణ మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు,ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం

### వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**నమస్తే హైదరాబాద్ :** :క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య తెలిపారు. సోమవారం వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మజిదే ఈ నూర్ ఈద్గా మైదానం లో నిర్వహించిన ప్రత్యేక నమాజ్ లో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, గ్రామ మాజీ సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదర,సోదరీమణులు పవిత్రమైన నిష్టతో కూడిన కఠిన ఉపాస ప్రార్థనలో రోజా ఉండి అల్లాను ప్రార్థిస్తూ ఉంటారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు,గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎండీ అక్బర్,మండల మాజీ కో ఆప్షన్ నంబర్ సయ్యద్ సోఫీ,మజీద్ సదర్ సయ్యద్ షబ్బీర్,కుల పెద్దలు మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ అంకున్,మహమ్మద్ చాంద్,మహమ్మద్ జహింగిర్,మహమ్మద్ ఆంకుస్,మహమ్మద్ గుంషా, మహమ్మద్ కరీం,మహమ్మద్ యాకూబ్,మహమ్మద్ యాకూబ్ పాషా,తదితరులు పాల్గొన్నారు.



## జవహర్ నగర్ పరిధిలో ప్రశాంతంగా ముగిసిన రంజాన్ ప్రార్థనలు






**నమస్తే హైదరాబాద్ :** :మేడ్చల్ జిల్లా కాప్రా మండలంలోని జవహర్ నగర్ పరిధిలోగల ఆయా ఈద్గాలలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ప్రార్ధనలు ప్రశాంతంగా జరిగాయి.వెంకటేశ్వర కాలనీలో గల పాత ఈద్గా లో షేక్ అహ్మద్,వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గాలో సయ్యద్ ముబాషీర్ అలియాస్ అబ్బు,ఫయాజ్ ఖాన్,సయ్యద్,ఎండి మౌలానా ఖాద్రి,ఎండి అక్తర్,మున్ను,అంబేద్కర్ నగర్ ఈద్గా లో ఎండి ఉమర్ షరీఫ్,ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్,మల్కారం ఈద్గాలో ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు,ఫరానగర్ ఈద్గాలో ఎండి కరమంఖాన్,అరుంధతి నగర్ ఈద్గాలో షేక్ సుల్తాన్, వైఎస్సార్ నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గాలో ఎండి జావిద్ ఆధ్వర్యంలో ప్రార్థన జరిగాయి.దేవుడి ఆజ్ఞలను తప్పకుండా అనుసరించాలని శాంతియుతమైన ప్రేమతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని అల్లాహుతాల అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు.అదేవిధంగా ఈ కార్యక్రమాలు ఎలాంటి గందరగోళం లేకుండా ప్రశాంతంగా ప్రార్థన ముగియడానికి సహకరించిన పోలీస్ అధికారులకు జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి ఎండి పాషామియా టీ కాలేష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రజలందరికీ ఉగాది,రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

NH paper 01-04-25 (4).pmd 6 3/31/2025, 11:55 PM

## మృతుడి కుటుంబానికి డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి పరామర్శ



నమస్తే హైదరాబాద్ : :అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుడి కుటుంబ సభ్యులను డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి పరామర్శించారు. వర్ధన్నపేట పట్టణానికి చెందిన మునిగాల బొందయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చందగా సోమవారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి పాల్గొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం మృతుడి కుమారుడు డిఎన్ఎస్ఎస్ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మునిగాల అరుణ్, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.పరామర్శించిన వారిలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్ల మిథున్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి రామచంద్ర, బరిగెల బాబు,చినపెల్లి బాబు,తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకే మెగా జాబ్ మేళా

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : :పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశ్యంతో ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు.పరకాల పట్టణ కేంద్ర సమీపంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఈ నెల 4వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులు,ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసి,జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్,విద్యార్హతా జిరాక్సులు,ఆధార్ కార్డు,పాన్ కార్డ్,పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.



## తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

నమస్తే హైదరాబాద్ : తల్లి మరణంతో కూతురు తల కొరివి పెట్టిన ఘటన రాయపర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన గారె యమున(48) అనారోగ్యం కారణంగా సోమవారం మృతి చెందింది.యమునకు భర్త వెంకన్న,కూతురు పూజ ఉన్నారు.కుమారులు లేని కారణంగా కూతురు దీంతో సోమవారం నిర్వహించిన అంత్యక్రియల్లో భాగంగా కుమారులు లేని కారణంగా కూతురు తల్లికి తలకొరివి పెట్టి అంతిమయాత్రలో పాల్గొన్న సంఘటన పలువురిని కంటతడి పెట్టించింది. కూతురు తలకొరివి పెట్టడం చూసిన గ్రామస్థులు బాధిత కుటుంబం పట్ల తీవ్ర సానుభూతిని వెలిబుచ్చారు.

## మనిషిలోని ద్వేష భావాన్ని,అధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : :మనిషిలోని ద్వేష భావాన్ని,అధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్ అని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పర్వదిన వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి,ఈరోజు పండుగ జరుపుకుంటున్న ముస్లింలందరికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం,ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు, ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామరస్యం వెల్లివిరుస్తూ ఉంటాయని, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు.వర్ధన్నపేట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,మండల నాయకులు ఎస్కే రఫీక్ లు ఇచ్చిన కుటుంబ ఆథిత్య విందులో పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్,రాష్ట్ర నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి,మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,జిల్లా నాయకులు ఆకుల సురేందర్,రాగన్నగూడెం మాజీ సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు మహ్మద్ అఫ్రోజ్,మాజీ ఉప సర్పంచ్ మహమూద్, మైనారిటీ సోదరులు,వనజ రాణి,స్థానిక నాయకులు మచ్చ నీలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.సి.యు. విద్యార్థులపై అక్రమ లాఠీఛార్జీ, అరెస్టులను ఖండించండి

### పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం కు వ్యతిరేకంగా,రాష్ట్ర ప్రభుత్వం భూముల వేలాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం హెచ్.సీ.యు క్యాంపస్ లోకి అక్రమంగా ప్రవేశించిన జేసీబీలను అడ్డుకొని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు లాఠీఛార్జీకి పాల్పడటమే కాకుండా,హాస్టల్స్ లోకి చొరబడి అక్రమంగా అరెస్టులు చేయడం హేయమైన చర్య అని,అరెస్ట్ చేసిన పి.డి.ఎస్.యు. హెచ్.సి.యు. అధ్యక్షులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి భీమ్ సేన్ లతో పాటు,వివిధ విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే విడుదల చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు డిమాండ్ చేశారు.

సోమవారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు. ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం వరంగల్ గ్రేటర్ అధ్యక్షులు వినయ్ అధ్యక్షత జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైంది.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనివర్సిటీ భూములను పెట్టుబడిదారుల ప్రయోజనాలకు అప్పగించాలనే దుర్మార్గ పూరిత చర్యలకు పాల్పడుతున్నది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను,ప్రైవేటు వ్యక్తులకు తాకట్టుపెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములను కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీల ఉనికి ప్రమాదకరంగా మారునుంది.ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితులను గ్రహించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో పరిశోధనలకు,ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు,యూనివర్సిటీ ఉనికికి ప్రమాదకరమని భావించి న్యాయబద్ధంగా, శాంతియుతంగా భూముల రక్షణ కోసం గత వారం రోజులుగా పోరాటాలు కొనసాగిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి,లాఠీ చార్జ్ కు పాల్పడుటమే కాకుండా,అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నది.సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులను పి.డి.యస్.యు. తీవ్రంగా ఖండిస్తుంది.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం, ప్రజలు,ప్రతిపక్ష పార్టీలు స్పందించాలని కోరుతున్నాము.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేసే ఆలోచనలను ఉపసంహరించుకోవాలని, లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి

### ఆర్.ఎస్.పి రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ డిమాండ్




నమస్తే హైదరాబాద్ : :అక్రమంగా అరెస్టు చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రయత్నాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేయడం దుర్మార్గ చర్య అని అన్నారు.400 ఎకరాల పర్యావరణం అడవికి సంబంధించిన ఆనవాళ్లు లేకుండా చేయడానికి జెసిబిలను,బుల్డోజర్ లను తీసుకురావడం ఏంటని ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని గత రెండు శతాబ్దాలుగా కేంద్రీయ యూనివర్సిటీ భూములకు అనేక కారణాలు చూపిస్తూ ప్రభుత్వం ఆ భూములను ఆక్రమిస్తుందని తెలిపారు.సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూముల వేలం ప్రక్రియను ఆపాలని,జెసిబిలు, బుల్డోజర్లను,పోలీసు బలగాలను వెంటనే వెనక్కి రప్పించి అరెస్టయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల దురుసుగా మాట్లాడడం సరికాదని,ఒకవైపు ఫ్రెండ్లీ పోలీసు అంటూనే నిరసన తెలుపకుండా పూర్తిగా పోలీసు రాజ్యంగా మార్చారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు ప్రకటనలు ఒకలాగా చేస్తూ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పేందుకు అనునిత్యం పనిచేస్తుందని, సెంట్రల్ యూనివర్సిటీ భూముల నుండి ప్రభుత్వం వెనుకకు తగ్గేవరకు విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# సినిమా




## ఒక్క సినిమాతోనే సెన్సేషన్..

టాలీవుడ్ ఇండస్ట్రీలో చేసింది తక్కువ సినిమాలే అయిన మంచి క్రేజ్ సొంతం చేసుకున్న హీరోయిన్లలో ఆమె ఒకరు. మొదటి సినిమాతోనే కుర్రాళ్ల గుండెల్లో మంచి స్థానం సంపాదించుకుంది. ఇంతకీ పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ గుర్తుందా..? తొలి చిత్రంతోనే విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ తెచ్చుకుంది. ఆమె మరెవరో కాదు.. స్నేహా ఉల్లాల్. 2007లో విడుదలైన నేను మీకు తెలుసా సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. మంచు మనోజ్ నటించిన ఈసినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో ఈ బ్యూటీకి పాపులారిటీ రాలేదు. ఆ తర్వాత ఉల్లాసంగా ఉత్సాహంగా సినిమాతో మరోసారి తెలుగు అడియన్స్ ముందుకు వచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ కావడంతో స్నేహాకు మంచి గుర్తింపు వచ్చింది.ఈ సినిమా తర్వాత తెలుగులో యంగ్ హీరో సుశాంత్ నటించిన కరెంట్ సినిమాలో కనిపించింది. ఈ సినిమాకు పాజిటివ్ రావడంతోపాటు స్నేహాకు సైతం మంచి పాపులారిటి వచ్చింది. దీంతో తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కడతాయని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. తెలుగులో స్నేహాకు తక్కువ అవకాశాలు వచ్చాయి. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన సింహ సినిమాలో కనిపించింది. చివరగా 2011లో మడత కాజా అనే సినిమాలో నటించింది.ఆ తర్వాత మరో సినిమా చేయలేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న స్నేహా ఉల్లాల్.. రెగ్యులర్ గా ఫోటోస్, వీడియోస్ అప్లోడ్ చేస్తుంది. ఇటీవల ఈ బ్యూటీకి సంబంధించి ఓ క్రేజీ న్యూస్ నెట్టింట చక్కర్లు కొట్టింది. బాలీవుడ్ నిర్మాత కుమారుడితో పెళ్లికి సిద్ధమయ్యిందని.. అతడికి ఇంతకు ముందే పెళ్లైపోయిందని సమాచారం. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు క్లారిటీ రాలేదు.



## ఈ చిన్న పండు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసా..?



నేరేడు పండు పోషకాలు అధికంగా ఉండే పండు. ఇది రుచికరమైనదే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. నేరేడు పండును మితంగా తీసుకుంటే శరీరానికి అనేక రకాలుగా మేలు కలుగుతుంది.నేరేడు పండులో గ్లూకోజ్‌ను నియంత్రించే ప్రత్యేకమైన సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. షుగర్ ఉన్నవాళ్లు దీన్ని తీసుకోవడం వల్ల మెరుగైన నియంత్రణ పొందవచ్చు.నేరేడు పండులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడేలా చేస్తుంది. నిత్యం తినడం వల్ల వ్యాధినిరోధక వ్యవస్థ బలంగా ఉంటుంది.ఫైబర్ అధికంగా ఉండటం వల్ల నేరేడు పండు జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధక సమస్యను తగ్గించి పేగుల పనితీరును మెరుగుపరిచే గుణాలను కలిగి ఉంటుంది. అంతేకాదు.. అజీర్ణం సమస్యలను తగ్గించడంలోనూ ఇది సహాయపడుతుంది.నేరేడు పండులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా గుండె సంబంధిత సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా ఉండటానికి కూడా ఇది సహాయపడుతుంది.ఐరన్ అధికంగా ఉండటంతో నేరేడు పండు హిమోగ్లోబిన్‌ను పెంచే గుణాలను కలిగి ఉంటుంది. ఇది రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తప్రసరణను మెరుగుపరిచి శరీరానికి తగిన శక్తిని అందిస్తుంది.నేరేడు పండులో విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఉజ్వలంగా ఉంచడంలో సహాయపడతాయి. వృద్ధాప్య లక్షణాలను తగ్గించి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచే గుణాలను కలిగి ఉంటుంది. మొటిమలు, చర్మ సమస్యలను నివారించడంలోనూ ఇది ఉపయోగపడుతుంది.నేరేడు పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి కాలేయాన్ని శుభ్రం చేయడంలో సహాయపడతాయి. కాలేయానికి రక్షణ కల్పించి దాని పనితీరును మెరుగుపరచడంలో నేరేడు పండు ముఖ్యపాత్ర పోషిస్తుంది.నేరేడు పండు అనేక పోషక గుణాలతో నిండిన అద్భుతమైన పండు. ఇది రక్తంలో చక్కెర నియంత్రణ నుంచి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఆరోగ్యంగా ఉండాలనుకునే ప్రతి ఒక్కరూ దీన్ని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు.

## హోండా నుంచి 2 ఎలక్ట్రిక్ స్కూటర్లు.. రెండింటిలో ఏది ఉత్తమం..!



2024 చివరిలో హోండా తన మొదటి 2 ఎలక్ట్రిక్ స్కూటర్లను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఇప్పుడు ఈ రెండు ఎలక్ట్రిక్ స్కూటర్ల డెలివరీ ప్రారంభమైంది. రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లలో ఒకటి యాక్టివా–ఇ అనే ప్రసిద్ధ యాక్టివా బ్యాటరీ వెర్షన్, మరొకటి %ుజ%1 అనే పూర్తిగా కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్. మీరు కూడా హోండా కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ కొనాలని ప్లాన్ చేస్తుంటే, అలాగే రెండింటిలో ఏది కొనాలో గందరగోళంగా ఉంటే, రెండింటి మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోండి. రెండు స్కూటర్ల మధ్య చాలా తేడా ఉంది. బడ్జెట్, డిజైన్, మైలేజీ పరంగా తేడాలున్నాయి.

1. డిజైన్:డిజైన్ విషయంలో హోండా యాక్టివా ఎలక్ట్రిక్ ఫ్రంట్ హ్యాండర్‌లో %ూజుఱ ఱ=ూ% కనిపిస్తుంది. డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్‌తో పాటు దిగువన డిస్క్ బ్రేక్‌లు ఉన్నాయి. అయితే %ుజ%1 సాధారణ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. డిస్క్ బ్రేక్‌లు లేవు.

2. లక్షణాలు:ఎలక్ట్రిక్ యాక్టివాలో 7-అంగుళాల ఎల్ఈడీ డిస్‌ప్లే ఉంది. దీనిలో నావిగేషన్, బ్లూటూత్ కనెక్టివిటీ, కాలింగ్, మ్యూజిక్ వంటి అనేక ఫీచర్లు ఉన్నాయి. అయితే %ుజ%1 5-అంగుళాల ఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగి ఉంది. దీనిలో బ్యాటరీ, పరిధి, వేగం మాత్రమే కనిపిస్తాయి. 3. బ్యాటరీ: రెండు స్కూటర్ల బ్యాటరీ ప్యాక్‌లో పెద్ద తేడా ఉంది. యాక్టివా ఎలక్ట్రిక్ మార్చుకునే బ్యాటరీ ప్యాక్‌తో వస్తుంది. అయితే %ుజ%1 బ్యాటరీ ప్యాక్‌ను మార్చుకునే అవకాశం లేకుండా వస్తుంది. యాక్టివా ఎలక్ట్రిక్‌లో సీటు కింద స్టోరేజీ లేదు. %ుజ%1 26 లీటర్ల స్టోరేజీని అందిస్తుంది.

4. మైలేజీ, ఛార్జింగ్:ండు స్కూటర్ల పరిధి విషయానికొస్తే యాక్టివా ఎలక్ట్రిక్ 2 బ్యాటరీలతో 102 కి.మీ సింగిల్ ఛార్జ్ పరిధిని అందిస్తుంది. హోండా పవర్ స్టేషన్‌లో రూ. 2000 సబ్‌స్క్రిప్షన్‌తో వీటిని అపరిమితంగా ఛార్జింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. దీన్ని ఛార్జ్ చేయడానికి కొన్ని నిమిషాలు పడుతుంది. మరోవైపు, %ుజ%1 80 కి.మీ వరకు మైలేజీని అందిస్తుంది. దీన్ని ఛార్జ్ చేయడానికి 4-5 గంటలు పడుతుంది.

5. వేగం, ధర: ఇక స్పీడ్ విషయానికొస్తే %ుజ%1 గరిష్ట వేగం గంటకు 50 కి.మీ. వరకు ఉంటుంది. అదే యాక్టివా ఎలక్ట్రిక్ గరిష్ట వేగం గంటకు 80 కి.మీ. వరకు ఉంటుంది. %ుజ%1 కొనడానికి మీరు రూ. 90 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. యాక్టివా ఎలక్ట్రిక్ కోసం మీరు కనీసం రూ. 1.17 లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

## డెబ్యూలో 4 వికెట్లతో అశ్విని అరుదైన రికార్డ్..





2025లో 12వ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను 116 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో ముంబైకి 117 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ముంబై టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. కోల్‌కతా 16.2 ఓవర్లలో 116 పరుగులకు ఆలౌట్ అయింది. అరంగేట్ర మ్యాచ్ ఆడుతున్న అశ్విని కుమార్ 4 వికెట్లు పడగొట్టాడు. వీటిలో ఆండ్రీ రస్సెల్ (5 పరుగులు), మనీష్ పాండే (19 పరుగులు), రింకు సింగ్ (17 పరుగులు), కెప్టెన్ అజింక్య రహానె (11 పరుగులు) వికెట్లు ఉన్నాయి. దీపక్ చాహర్ రెండు వికెట్లు పడగొట్టాడు. ట్రెంట్ బౌల్ట్, హార్దిక్ పాండ్యా, విఘ్నేశ్ పుత్తూర్, మిచెల్ సాంట్నర్ తలా ఒక వికెట్ పడగొట్టారు. కోల్‌కతా జట్టులో అంగ్‌క్రిష్ రఘువంశీ అత్యధికంగా 26 పరుగులు చేయగా, రమణ్‌దీప్ సింగ్ 22 పరుగులు చేశాడు.

ఇరు జట్లు:కోల్‌కతా నైట్ రైడర్స్ (ప్లేయింగ్ %శ×%): క్వింటన్ డి కాక్ (%ష%), సునీల్ నరైన్, వెంకటేష్ అయ్యర్, అజింక్యా రహానే (సి), రింకు సింగ్, అంగ్క్రిష్ రఘువంశీ, ఆండ్రీ రస్సెల్, రమణదీప్ సింగ్, స్పెన్సర్ జాన్సన్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి.

ముంబై ఇండియన్స్ (ప్లేయింగ్ %శ×%): ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్(%ష%), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(%ఎ%), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, అశ్వనీ కుమార్, విఘ్నేష్ పుత్తూర్.

రెండు జట్ల ఇంపాక్ట్ ప్లేయర్లు:కోల్‌కతా నైట్ రైడర్స్ ఇంపాక్ట్ ప్లేయర్లు: అన్రిచ్ నార్జ్టే, అనుకుల్ రాయ్, మనీష్ పాండే, వైభవ్ అరోరా, లువ్నిత్ సిసోడియా.

ముంబై ఇండియన్స్ ఇంపాక్ట్ ప్లేయర్లు: రోహిత్ శర్మ, కార్బిన్ బాష్, రాజ్ బావా, రాబిన్ మింజ్, సత్యనారాయణ రాజు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 01-04-25 (4).pmd 8 3/31/2025, 11:55 PM